APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 245 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, ఆగస్టు 15, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి
పోరాట యోధుల కలలు సాకారం చేసుకోవాలి
పీడకలను మిగిల్చిన దేశ విభజన
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిని రాష్ట్రపతి

6

# పింగళి ప్రాంతః స్మరణీయుడు

## ఆయన జెండాను ఎగరేయడం గర్వకారణం: బాబు

**అమరావతి,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**

తెలుగువాడు పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరడం తెలుగు ప్రజలకు మరింత ప్రత్యేకం, గర్వకారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. 78 స్వాతంత్ర్య దిన్సోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఎక్స్ వేదిక ద్వారా చంద్రబాబు స్పందించారు. మహోజ్వల చరిత్ర గల భారత దేశ సమగ్రత కాపాడడం అందరి కర్తవ్యం అని పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని వెల్లడించారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయమని అన్నారు. ప్రతి ఇళ్లు, ప్రతి కార్యాలయం పై త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని, జాతీయ జెండాను మీా సోషల్ మీడియా పేజీలలో ప్రొ÷ల్ పిక్ గా పెట్టుకోవాలని సూచించారు. దీని వల్ల మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయి. స్ఫూర్తిని నింపుతాయని సీఎం అన్నారు.




## కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా గోవింద్ మోహన్

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్) :**



కేంద్ర హోంశాఖ తదుపరి కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి గోవింద్ మోహన్ నియమితులయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని క్యాబినెట్ అపాయింట్స్‌మెంట్ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గోవింద్ మోహన్ 1989 సిక్కిం క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా ఉన్న అజయ్ భల్లా పదవీ కాలం ఆగస్టు 22తో ముగియనుండటంతో కొత్త కార్యదర్శిగా గోవింద్ మోహన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గోవింద్ మోహన్.. వారణాసి ఐఐటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. గతంలో రెండుసార్లు కేంద్ర హోంశాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉంది.

# కేజ్రీవాల్‌కు మరోమారు షాక్

### మధ్యంతర బెయిల్ నిరాకరించిన సుప్రీం

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**



అరవింద్ కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. సీబీఐ అరెస్ట్ వ్యవహారంలో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 23కి వాయిదా వేసింది. ఇదే సమయంలో సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అరవింద్ కేజ్రీవాల్ సీబీఐ తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేశారు. దీంతో పాటు సీబీఐ అరెస్ట్‌ని ఢిల్లీ హైకోర్టు సమర్థించడాన్ని సవాల్ చేస్తూ మరో పిటిషన్ వేశారు. లిక్కర్ స్కామ్‌లో అవినీతి జరిగిందన్న సీబీఐ ఆరోపణల్ని వ్యతిరేకించారు. అయితే..ఈ పిటిషన్‌ల ఆధారంగా సుప్రీంకోర్టు అఃఎకి నోటీసులిచ్చింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 'ప్రస్తుతానికి బెయిల్ ఇవ్వలేం. నోటీసులు మాత్రమే ఇవ్వగలం' అని స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ డిప్యుటీ సీఎం మనీశ్ సిసోడియాకి ఇటీవలే బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు. ఆ తరవాత రెండు రోజులకే అరవింద్ కేజ్రీవాల్ ఈ పిటిషన్ వేశారు. సీబీఐ, ఈడీ విచారణను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ కావాలని కోరారు. అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు ఇదే వ్యవహారంపై విచారణ జరిపింది. సీబీఐ అరెస్ట్‌ని అక్రమమని కేజ్రీవాల్ వాదించినప్పటికీ కోర్టు ఆ వ్యాఖ్యల్ని సమర్థించలేదు. ఈ అరెస్ట్ అనైతికం కాదని తేల్చి చెప్పింది. పక్కా సాక్ష్యాధారాలున్నప్పుడు అక్రమం అని ఎలా అంటామని ప్రశ్నించింది. ఆగస్టు 5వ తేదీన ఈ తీర్పునిచ్చింది. ఆ తరవాతే కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఇప్పటికే అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టుకి కీలక విషయాలు వెల్లడించారు. తనను విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆరోపించారు. అయితే...ఈ ఆరోపణల్ని సీబీఐ, ఈడీ కొట్టిపారేశాయి. ఈడీ అధికారులు లిక్కర్ స్కామ్ కేసుని విచారించి కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేశారు. ఆ తరవాత సీబీఐ కూడా రంగంలోకి దిగింది. పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. కేజ్రీవాల్ అవినీకితి పాల్పడ్డారనడానికి తమ వద్ద సాక్ష్యాధారాలున్నాయని తేల్చి చెప్పింది. అంతకు ముందు ఈడీ కూడా ఇదే వాదన వినిపించింది. ఈ స్కామ్‌లో ప్రధాన సూత్రధారి కేజ్రీవాలేనని స్పష్టం చేసింది.



## ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు పోస్టింగ్

**అమరావతి,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):** సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. కేంద్ర డిప్యుటేషన్ నుంచి ఏపీకి తిరిగొచ్చిన ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించింది. పోలీస్ ఆర్గనైజేషన్ ఐజీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌కు బాధ్యతలు చేపట్టాల్సిందిగా ఆదేశాలిచ్చింది. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు వీలుగా ఏపీలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ పనిచేస్తోంది.అనంతపురం జేసీగా డి.హరితకు ఇచ్చిన పోస్టింగ్‌ను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆమెను ఆదేశించింది. ఆమెకు పోస్టింగ్ ఇస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది.

## ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని

4

భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన



# ఒకే యాప్ ద్వారా పౌరసేవలు

### ఐటి అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో పౌరసేవలన్నీ ఒకే యాప్‌లో అందించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖను ఆదేశించారు. పౌరులకు అవసరమైన వివిధ రకాల సేవలు ఒక యాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే టాటా సంస్థ ప్రత్యేక యాప్ రూపొందించి కొంత వరకూ మెరుగైన రీతిలో సేవలందిస్తోందని చెప్పారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ, ఆర్టీజీఎస్‌లపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వీలుగా సమగ్ర నివేదిక రూపొందించాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఐటీ కంపెనీలు ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్న దృష్ట్యా వాటిని రాష్ట్రానికి తెచ్చేలా ప్రయత్నాలు చేయాలన్నారు. విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటి సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధానాలను అనుసరిస్తున్న స్టార్టప్‌లను గుర్తించి వాటిని రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయత్నించాలన్నారు. మరోవైపు ఇప్పటికే ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం.. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందని, రిలయన్స్ సంస్థ కూడా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్టు మంత్రి నారా లోకేష్ సీఎంకు వివరించారు.





## కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు

కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం కొరవడింది
నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు
మాజీమంత్రి కేటీఆర్ ఘాటు విమర్శలు

7

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ఎర్రకోట హామీలకు రెక్కలు రావాలి!


ఏటా స్వాతంత్ర్య దినోత్సవాన నేతలు గత స్మృతులను తలచుకుని....తమ ప్రభుత్వం బ్రహ్మాండంగా చేస్తున్నదని అందమైన మాటలు చెప్పడం చూస్తున్నాం. స్వాతంత్ర్య వేడుకల్లో ఆనాటి నేతలను స్మరించు కుంటున్నామే తప్ప వారి ఆశయాలను అమలు చేయడం లేదు. ఎర్రకోట వేదికగా ఏటా అందమైన అబద్దాల తో ప్రజలను వంచిస్తున్నారు. అందుకే దాదాపు 77 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది చూడాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన నేతలు సైతం వారి గొంతు కోసేందుకు వెనకాడడం లేదు. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ఓ కుటుంబం రాజభోగా లు అనుభవించింది. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేదు. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు ప్రజల చమురు వదిలిస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే లేదా కొనుక్కునే పరిస్థితులు లేకుండా చేశారు. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝులిపిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. డబ్బులు రాబట్టడమే లక్ష్యంగా కాబూలీవాలాను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తలపిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. 15 వేల కోట్లు ఖర్చు పెట్టి పెళ్ళి చేసిన అంబానీ ఆస్తి, కనీసం పెళ్ళి చేసే ఆర్థిక స్థోమత లేక దాతలు ఇచ్చే ఉచిత తాళి కోసం ఎదురుచూసే పేదవాని ఆస్తి కలిపి సగటు ఆదాయాన్ని లెక్కిస్తారు. అంబానీ ఆస్తి నుండి పేదవానికి నయా పైసా రాకపోయినా, సగటు లెక్కల్లో మాత్రం ఇద్దరి ఆస్తి సమానమౌతుంది. ఇదే ఇంతకాలం మనం చేస్తున్న జిమ్మిక్కు లెక్కలు. పేదవాడికి ఇంకా ఉచిత బియ్యం సరఫరా చేయడమంటేనే పేదలు పేదలుగానే ఉన్నారని అర్థం చేసుకోవాలి. ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసా యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. మోడీ పాలనలో కేంద్ర ప్రభుత్వ అప్పు రూ.82 లక్షల కోట్లకు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి మరో రూ.12 లక్షల కోట్లు అప్పు చేయడానికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టారు. ఇలాంటి విధానాలు అవలంబించినంత కాలం దేశం వికసితం కాదు. అది సాధ్యంకాదు. ఇవన్నీ పాలకులకు తెలుసు. అందుకే అందమైన తీయటి మాటలతో ప్రజలను ఇంకా భ్రమల్లో ముంచుతున్నారు. ఏటా ఎర్రకోట సాక్షిగా అబద్దాలు చెబుతున్నారు. అభూత కల్పనలు సృష్టిస్తున్నారు. చిత్తశుద్దితో, నిజాయితీగా, దీక్షతో పనిచేస్తే భారత్ లాంటి దేశం అభివృద్ధికి ఓ ఐదు, పదేళ్ల సమయం చాలు. ఈ లక్ష్యం ఉన్న నేతలు వచ్చినప్పుడే దేశం పురోగమిస్తుంది. మాటల గారడీలు చేసేవారితో ఇది సాధ్యం కాదు.

# టిటిడి ఛైర్మన్ పదవిపై పెరుగుతున్న పోటీ

**టిడిపిలో ఎక్కువ మంది దృష్టి దీనిపైనే**
**త్వరగా నిర్ణయం తీసుకోలేక పోతున్న బాబు**

**అమరావతి,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్) :**

ఎపిలో టిడిపి కూటమి ప్రభుత్వంలోకి రావడంతో ఇంతకాలం పార్టీ కోసం పనిచేస్తున్న వారికి ఆశలు పెరిగాయి. నామినేటెడ్ పదవుల పంపిణీ కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో చంద్రబాబు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేరు. అందుకే పదవుల పందేరం ఇంకా ఒక కొలిక్కి రావడం లేదు. మూడు పార్టీల్లో ఆశావహులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో, ఏ పదవి ఎవరికివ్వాలనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఒక పక్క సామాజిక న్యాయం పాటిస్తూనే, ప్రాంతాల ప్రాధాన్యాలు కూడా చూసుకోవాల్సి ఉంటుంది. కీలక పదవులు ఇప్పటికే కొన్ని ఉత్తరాంధ్రకు దక్కాయి. అయితే మరిన్ని పదవులు కట్టబెట్టడం ద్వారా ఉత్తరాంధ్రలో సైకిల్ స్పీడ్ ని ఇంకా పెంచాలన్నదే టీడీపీ పెద్దల వ్యూహం అని అంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి చాలా ప్రతిష్టాత్మకమైనది. ఈ పదవి కోసం ఎంతోమంది ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయితే భక్తితో పాటు, బలమైన సంకల్పం ఉన్నవారే తిరుమల అభివృద్ధికి కృషి చేయగలరు. దీనిని రాజకీయ పదవిగా చూడడానికి లేదు. అలాంటి ఈ పదవి.. ఎపుడూ ఉత్తరాంధ్ర జిల్లాలకు దక్కలేదు. గోదావరి జిల్లాల దాకానే వచ్చి ఆగిపోయింది. ఈసారి అయినా ఉత్తరాంధ్రకు దక్కుతుందా అన్నచర్చకు తెర లేస్తోంది. ఈ కీలక పదవి కోసం టీడీపీకి చెందిన



సీనియర్ నేత, మాజీ ఏపీ అధ్యక్షుడు కిమిడి కళా వెంకట్రావు పేరు పరిశీలనలో ఉందని వార్తలు వస్తున్నాయి. ఆయన 1983 నుంచి రాజకీయాల్లో ఉన్నారు. టీడీపీలో సీనియర్ నేతగా ఉన్నారు. ఈసారి గెలిచి మంత్రి అవుదామని అనుకున్నారు. కానీ అది జరగలేదు. దాంతో ఆయనకు ఈ పదవి ఇస్తారని ప్రచారం సాగుతోంది. బీసీ కాపు నేతగా ఉన్న కళాకు ఈ పదవిని ఇవ్వడం ద్వారా, ఉత్తరాంధ్రలో మరింత పట్టు సాధించవచ్చునని, రానున్న కాలంలో విజయనగరం జిల్లా రాజకీయాల్లో కూడా, టీడీపీ మరింత పటిష్టం అవుతుందని, ఆ పార్టీ పెద్దలు భావిస్తున్నారు. అలాగే, టీటీడీ బోర్డు మెంబర్ పదవిని, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కి ఇస్తారని మరో ప్రచారం సాగుతోంది. ఆయన కూడా మంత్రి పదవిని ఆశించారు. బలమైన బీసీ నేతగా ఉన్నారు. అలాగే, ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కి, ఎస్టీ చైర్మన్ పదవి ఇస్తారని కూడా ప్రచారంలో ఉంది. ఇలా మూడు జిల్లాల నుంచి ముగ్గరికీ న్యాయం చేస్తారని అంటున్నారు. అయితే ఇలా ఉండగా మరోపక్క ఉత్తరాంధ్రాకే సీనియర్ గా ఉన్న రాజవంశీకులు కుటుంబం నుంచి అశోక గజపతిరాజు పేరు ప్రతిపాదించాలని ఇప్పటికే అధిష్టానం వద్దకు వెళ్లిందని సమాచారం. ఇప్పటికే చాలా ఆలయాలకు వాళ్లు ట్రస్టీలుగా ఉండడం ఎన్నో ఆలయాలు నిర్మాణం చేయడంలో వారికి వారే సాటి లేరు. బీజేపీలో ఉన్న కొంతమంది సీనియర్లు అదేవిధంగా జనసేన పార్టీ నుంచి ఉన్న కొంతమంది పేర్లు కూడా ఇప్పటికే అధిష్టానం వద్దకు పరిశీలనకు వెళ్లాయని.. అయితే నామినేటెడ్ పదవులతో పాటు ఇప్పుడు టిటిడి బోర్డు మెంబర్ విషయంలో పెద్ద తలనొప్పిగా మారిందని గుసగుసలు వినిపిస్తున్నాయి.. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి స్వాతంత్ర సమరయోధులు కుటుంబం నుంచి వచ్చిన గౌతు శ్యాంసుందర్ శివాజీ కూడా టీటీడీ చైర్మన్ ఇస్తారని ఊహాగానాలైతే వినిపిస్తున్నాయి. మరో పక్కన శ్రీకాకుళం పార్టీ ఆవిర్భావం నుంచి కూడా పార్టీని నమ్ముకున్న గుండా ఫ్యామిలీలో ఒకరికి టిటిడి చైర్మన్ ఇస్తారని ఇలా ఊహాగానాలనేవి ఎక్కువగా వస్తున్నాయి సో అధిష్టానం ఎలా నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది.

# నేడు సీతారామకు ప్రారంభోత్సవం

**సిఎం చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరణ**
**వైరాలో భారీ రైతు సభ..చివరిదశ రుణమాఫీకి నిధుల విడుదల**



**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్) :**

జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దశాబ్దాల సాగు నీటి కల సాకారం చేసే సీతారామ ప్రాజెక్ట్‌ను ఆగస్టు 15న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. ముల్కలపల్లి మండలం పూసుగూడెం వద్ద పైలాన్ ఆవిష్కరించనున్నారు. పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి డెలివరి సిస్టర్న్ వద్ద గోదారమ్మకు సీఎం రేవంత్ పూజలు చేయనున్నారు. స్వాతంత్ర్యదినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు చేరుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను ప్రారంభించిన అనంతరం అక్కడే భోజనాలు చేసుకుని వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. అక్కడే తుదివిడత రుణమాఫీని కూడా ప్రారరంభించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ తన రాజకీయ జీవిత సంకల్పమన్నారు. వైరా రైతు రుణమాఫీ సభ చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. ఊగా... రెండు రోజుల క్రితం సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈనెల 11న పుసుగూడెం, కమలాపురం పంపుహౌస్?ల వద్ద మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2 ట్రయల్ రన్‌ను మంత్రులు ప్రారంభించారు. అలాగే ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులు రుణ విముక్తి కానున్నారు. సీతారమ ప్రాజెక్ట్ ప్రారంభం అనంతరం వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణాలను మాఫీ చేయనున్నారు. మూడో విడతగా లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రుణమాఫీ నిధులను వైరాలో సీఎం విడుదల చేనున్నారు. దాదాపు 14.45 లక్షల మందికి రుణమాఫీ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రుణమాఫీకి అర్హులైన ఖాతాలను మొత్తంగా 32.50 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. జులై 18న తొలి విడుతగా 11,4,412 మంది రైతులకు రూ.6034.97 కోట్ల నిధులను విడుదల చేసింది. తొలివిడతలో లక్ష వరకు రుణాలను ఏకకాలంలో మాఫీ అయ్యాయి. అలాగే జూలై 30 అసెంబ్లీ ప్రాంగణంలో రెండో విడత రుణమాఫీ నిధులను సర్కార్ విడుదల చేసింది. రెండో విడతలో లక్ష నుంచి లక్షన్నర వరకు ఉన్న రుణాలను మాఫీ చేసింది. 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ అయ్యాయి. అలాగే మూడో విడతలో లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకు రుణాలను సర్కార్ మాఫీ చేయనుంది. ఈక్రమంలో సిఎం రేవంత్ పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేశారు.

# వరలక్ష్మీవ్రతం ఆచరణ.. సకల సంపదల హేతువు



**తిరుమల,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**

భారతీయ సంప్రదాయంలో వరలక్ష్మి వ్రతానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం ఆచరించి లక్ష్మీదేవిని పూర్తి ఆచార వ్యవహారాలతో పూజిస్తారు. వరలక్ష్మి వ్రతం శ్రావణ మాసంలో పౌర్ణమికి మందు వచ్చే శుక్రవారం రోజున ఆచరిస్తారు. మహిళలు ప్రత్యేకంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. తమ మాంగల్యం పటిష్టంగా ఉండాలి, అష్టయిష్వర్యాలు దక్కాలని కోరుకుంటూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇలా శుక్రవారం రోజున లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేస్తారు. అలాగే ఆనందం, శాంతి ఉండాలంటూ ఉపవాసం పాటిస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. మహిళలు తమ కుటుంబ జీవితం సంతోషంగా ఉండాలంటూ చేసే ఈ వరలక్ష్మి వ్రతం రోజున ఈ చర్యలను అనుసరించండి. వీటిని చేయడం వలన ఇంట్లో ఎప్పుడూ ఐశ్వయర్యం తాండవిస్తుందని నమ్మిక. పంచాంగం ప్రకారం శ్రావణ శుక్రవారం ఆగస్టు 16వ తేదీన వస్తోంది. ఈ రోజున వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ఐశ్వర్యానికి దేవత అయిన లక్ష్మి దేవి పసుపు కొమ్ములను ఇష్టపడుతుందని నమ్ముతారు. అటువంటి పరిస్థితిలో వరలక్ష్మి వ్రతం రోజున ఉదయం స్నానం చేసి లక్ష్మి దేవిని పూజించి, లక్ష్మి దేవి పాదాల వద్ద 11 పసుపు కొమ్ములను సమర్పిస్తారు. కలశం స్థాపించి పూజ నిర్వహిస్తారు. కొంత సమయం తరువాత గవ్వలను ఎర్రటి గుడ్డలో కట్టి, వాటిని అల్మారాలో లేదా భద్రంగా ఉంచండి. ఈ పరిహారాన్ని చేయడం వల్ల సంతోషం, ఐశ్వర్యం, సంపదలు పెరుగుతాయని నమ్ముతారు. ఎవరైనా జీవితంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లయితే వరలక్ష్మి వ్రతం రోజున లక్ష్మీదేవిని పూజించండని సలహా ఇస్తారు. ఈ సమయంలో, జీవితంలో ఆనందం, శాంతి కోసం ప్రార్థించడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమై ఆర్థికంగా లాభపడే అవకాశాలు ఉన్నాయని నమ్ముతారు. అప్పుల బాధ నుంచి బయటపడేందుకు వరలక్ష్మి వ్రతం రోజున తీసుకునే చర్యలు మేలు చేస్తాయి. ఈ రోజున లక్ష్మీదేవిని, విష్ణుమూర్తిని నియమ నిష్టలతో పూజించి, లక్ష్మి దేవికి బియ్యం, బెల్లంతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెడతారు. ఇలా పూజించడం ద్వారా సాధకుడు రుణ విముక్తి పొందుతాడని నమ్ముతారు. వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సంతానం, ఐశ్వర్యం కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. వరలక్ష్మి ఉపవాసం ఉండాలంటే ఉదయాన్నే శుభ సమయంలో ఇంట్లో శ్రీ యంత్రాన్ని ప్రతిష్టించి పూజలో పాల్గొంటారు.వరలక్ష్మి వ్రతం రోజున ముత్తయిదువులకు తాంబూలాలు ఇస్తారు. దీంతో ఆ ఇంట్లో ప్రజల కోరికలన్నీ నెరవేరి సుఖ సంతోషాలు నెలకొంటాయని విశ్వసిస్తారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

గురువారం । ఆగస్టు । 15 । 2024

జనరల్ న్యూస్ 03

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి- డిఎస్‌పి శ్రీనివాసులు

**డోన్, ఆగస్టు 14 (పీపుల్స్ మోటివేషన్) :**

డోన్ నియోజకవర్గం ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డోన్ డి ఎస్ పి శ్రీనివాసులు తెలిపారు. యువత తమ బంగారు భవిష్యత్తును మరచి తాత్కాలిక ఆనందాల కోసం చెడు అలవాట్లకు బానిసలై గంజాయి మద్యం తెచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారని అలాంటి వారి నడవడికను గమనించి "తల్లిదండ్రులు మందలించి సరైన దారిలో పెంచాలని కోరారు. అక్రమ ఇసుక రవాణా, అనుమతులు లేని మద్యం దుకాణాలు, రేషన్ "మాఫియాను అరికట్టేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. యువతరాన్ని చెడు మార్గాలలో నడిపిస్తున్న దురలవాట్లలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైనదని అన్నారు. మాదకద్రవ్యాల వలన మానవ శరీరానికి హాని కల్గుతుందన్నారు. వాటిని వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనమని, యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాలలో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాలు తీవ్రమైనవన్నారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఉద్దేశ్యంతో పిల్లలను పాఠశాలలో, కళాశాలలో చేర్పిస్తున్నారన్నారు. స్నేహితుల ప్రభావంతో డ్రగ్స్ ఏవిధంగా ఉంటాయో అని తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో డ్రగ్స్ తీసుకోవడం ప్రారంబిస్తారన్నారు. ప్రారంబదశలో బాగానే ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. ఒకసారి డ్రగ్స్ కి అలవాటు పడితే అవి జీవితాన్ని నాశనం చేస్తాయన్నారు. నల్లమందు, గంజాయి, మార్ఫిన్, హెరాయిన్, చరస్, మారిజువానా, కొకైన్, ఎల్ఎస్. డి మొదలైన వాటికి దూరంగా ఉండాలన్నారు. కొంతమంది స్వార్ధపరులు వారి స్వార్ధప్రయోజనాల కోసం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతూ యువతను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నారన్నారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నాసనమవుతున్నారన్నారు. వీటికి బానిసలైన వారు నేరాలు చేయడానికి కూడా వెనకాడరున్నారు. మాదకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ వంటి సైకోట్రాఫిక్ సబె న్సస్ చట్టాన్ని చేసిందన్నారు. మాదకద్రవ్యాలు కల్గిఉన్నా, వినియోగించినా 10 నుంచి 20 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధించటం జరుగుతుందని డోన్ డి ఎస్ పి శ్రీనివాసులు తెలిపారు.



# ఉపాధి అవకాశాలు కల్పించడమే స్కిల్ లక్ష్యం

**వ్యాపార శక్తి, సామర్థ్యాలపై ఉచిత శిక్షణ**
**జిల్లా స్కిల్ అధికారి వజ్రాల శ్రీకాంత్ రెడ్డి**
**అడిషనల్ స్కిల్ అధికారి వై రామాంజనేయులు**



**కర్నూల్, ఆగస్టు 14 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు జనరేట్ యువర్ బిజినెస్ పై ఉచిత శిక్షణ బుధవారం స్థానిక సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించడం జరిగింది అని జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, మరియు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కావలసినటువంటి మెళకువలు, వ్యాపారం చేసుకొనుటకు కావలసినటువంటి విధి విధానాలు అంశంపై, వ్యాపార అభివృద్ధిలో అంశాలపై శిక్షకులు శ్రీనివాసులు మరియు రామాంజనేయులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులు మరియు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం నుండి బంగ్లాదేశ్‌లో హిందువులపై హింస





**శ్రీరంగాపూర్/ వనపర్తి, ఆగస్టు 14 (పీపుల్స్ మోటివేషన్):-**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బంగ్లాదేశ్‌లోని సామాజిక రాజకీయ వాతావరణంలో మార్పులు వస్తూనే ఉన్నాయి బంగ్లాదేశ్ లో ఏదైనా అలజడి మొదలైతే భారత్ లోని పశ్చిమ బెంగాల్ లో కూడా ఆ ప్రభావం కనిపిస్తూనే ఉంటుంది. దేశ విభజన, ఆ తర్వాత చోటు చేసుకున్న గందరగోళ సంఘటనల కారణంగా బంగ్లాదేశ్ నుండి లక్షలాది మంది భారత్ లోకి వచ్చేశారు. వారు పశ్చిమ బెంగాల్, త్రిపుర, అస్సాం, మేఘాలయ వంటి రాష్ట్రాలలో ఆశ్రయం పొందుతున్నారు కానీ బంగ్లాదేశ్ లో మాత్రం హిందూ సమాజం నిరంతరం భయం గుప్పిట్లో ఉందని.. చాలా మంది తమ మాతృభూమిని విడిచిపెట్టి భారతదేశంలో ఆశ్రయం పొందవలసి వస్తోంది. హిందువులు చారిత్రాత్మకంగా బంగ్లాదేశ్‌లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు, స్వాతంత్ర్యం పొందిన సమయం నుండి పాకిస్థాన్ నుండి విముక్తి కోసం జరిగిన యుద్ధం వరకూ హిందువులు చాలా కష్టాలే పడ్డారు. పడుతూనే ఉన్నారు. చివరికి బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతల పరిస్థితి ఇంకా ప్రమాదకరంగానే ఉంది. ఒక ప్రధాని స్థానంలో ఉన్న షేక్ హసీనా తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి భారతదేశానికి ఆశ్రయానికి వచ్చింది. ఇంకా సామాన్యుల పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో మనం అర్థం చేసుకోవలసిన అవసరం చాలా ఉంది అంతే కాదు అనేక హిందూ దేవాలయాలు, గృహాలు, వ్యాపారాలు ధ్వంసం చేశారు పలువురు హిందూ అమ్మాయిలను నగ్నంగా ఊరేగించి మానభంగాలు చేసి అతి కిరాతకంగా చంపేశారు. ఇవాళ దేశం లో కూడా అలాంటి పరిస్థితి కాకూడదు అనే ముందస్తు ఆలోచన తో మన భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వన సి ఎ ఎ చట్టన్ని అమలు చేస్తుంటే దాన్ని రాహుల్ గాంధీ మారియు కాంగ్రెస్ పార్టీ తమ మైనార్టీ ఓటు బ్యాంకు కొరకు వారిని సంతృప్తి పరచడానికి అడ్డుపడడం జరిగింది. ఇవాళ ఒక వేల చట్టాన్ని అమలు పరచి ఉంటే . బంగళా దేశం లో ఉన్న హిందువులను మనం కాపాడుకునే వాళ్ళం తిరిగి మన దేశానికి తీసుకొని వచ్చి అభ్యుదయానికి శ్రీకారం చుట్టే వాళ్ళం ఇజ్రాయిల్ మరియు పాలస్తీనా దేశాల మధ్య యుద్ధం జరుగుతుంటే ఈ రాష్ట్రం ముస్లిం లు పాలస్తీనా ముస్లిం ల గురించి మాట్లాడే చిత్త శుద్ధి ఉంది కానీ మన దేశ భాగమైన బంగ్లా దేశ్ లో హిందువులను అతి కిరాతకంగా చంపుతుంటే ఈ దేశం లో కానీ రాష్ట్రం లో కానీ ఏ ఒక్క ముస్లిం లుకూడ మన హిందువులకు మద్దతు గా మాట్లాడినా ఉసే లేదు. కావున మన రాష్ట్రం లో కూడా ఎవరైనా చొరబాట్లు దారులు ఉంటే వాళ్ళని గమనించి దేశం నుండి పంపించాలని మన పైన జరుగుతున్న దాడులను ఎప్పటి కపుడు ఐక్యత గా ఖండించాలి అని . ఈ నిరసన ద్వారా అందరకి వ్యక్తం చేస్తున్నాం.

# సచివాలయంలోని రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు



**డోన్, ఆగస్టు 14 (పీపుల్స్ మోటివేషన్):-**

డాక్యుమెంట్ రైటర్ జనసేన నాయకుడు అడ్వకేట్ అలా మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సచివాలయంలో రిజిస్ట్రేషన్లు పెట్టడం ద్వారా వ్యక్తిగత ఆస్తులపై అభద్రతాభావం ప్రజలలో నెలకొన్ని గత ప్రభుత్వంపై నమ్మకాన్ని కోల్పోయే విధంగా సబ్ రిజిస్టర్ వ్యవస్థని సచివాలయంలో పెట్టడం ద్వారా భూములకు సంబంధించి ఎన్నో ఇబ్బందులకు సామాన్యమైన ప్రజల దగ్గర నుండి వ్యక్తిగతమైన ఆస్తులు కలిగిన మధ్యతరగతి కుటుంబాల నుండి సంపన్న కుటుంబాల వరకు ఎన్నో అనుమానాలు రేకెత్తించి ఎన్నో సమస్యలకు గురి చేసే విధంగా ఉందని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించడం జరిగింది ఇప్పటి ప్రభుత్వం గత ప్రభుత్వంలో పెట్టిన విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించడం మంచిదని ఆలా మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# నూతన తహసీల్దార్ నాగమణిని మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా నాయకురాలు



**డోన్, ఆగస్టు 14 (పీపుల్స్ మోటివేషన్) :-**

డోన్ మండలం కు నూతన తహసీల్దార్‌గా వచ్చిన నాగమణిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం ఇచ్చిన ఎన్ఎఫ్ఐడబ్ల్యు మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ షమీం బేగం మండలం లో ఉన్న రైతులకు చాలా సమస్యలు ఉన్నాయి కావున మీరు ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం చేయగలరని, మాట్లాడారు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా న్యాయం చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత రెడ్డి, సూర్య పద్మావతి, సీరిన్, షబాన,తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌లకు కోటి విరాళం

**మంత్రి నారాయణకు భువనేశ్వరి చెక్కు అందచేత**

**అమరావతి,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ వ్యాప్తంగా పంద్రాగస్టు నుంచి అన్న క్యాంటీన్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అన్న క్యాంటీన్‌లకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తరఫున సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రూ.కోటి విరాళం అందజేశారు. ఈమేరకు విరాళం చెక్కును మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఇచ్చారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్‌లు ఎంతో గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది ఎన్టీఆర్ నినాదమని ఆమె గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి తన వంతుగా విరాళం అందించినట్టు తెలిపారు. ఐదు రూపాయలకే కడుపు నింపడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమమన్న భువనేశ్వరి.. పేదలు, రోజు కూలీలు, కార్మికులకు అన్న క్యాంటీన్‌లు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తోన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఎన్ని సంక్షేమ పథకాలున్నా పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి కార్యక్రమం మహోన్నతమైనదన్నారు. పేదల సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని ఆకాంక్షించారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పంద్రాగస్ట్ సందర్భంగా రాష్ట్రపతి మెడల్స్

**చదువు యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్**



**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**

స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను బుధవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం 1037 మందికి ఈ పతకాలను అందజేయనున్నారు. ఇక, ఈసారి అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పోలీసు పతకం ఒకరిని వరించింది. అది కూడా తెలంగాణకు చెందిన వ్యక్తి కావడం విశేషం. హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్‌ను ప్రకటించారు. తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య 2022లో ఓ చోరీ కేసులో ధైర్యంగా వ్యవహరించారు. గొలుసు దొంగతనాలు, ఆయుధాల డీలింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు దుండగులు ఇషాన్ నిరంజన్ నీలంనల్లి, రాహుల్‌ను సాహసోపేతంగా పట్టుకున్నారు. 2022 జులై 25న చోరీకి పాల్పడుతుండగా యాదయ్య వీరిని అడ్డుకున్నారు. దీంతో దుండగులు ఆయనపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశారు. ఛాతీపై పలుమార్లు పొడిచారు. తీవ్ర రక్తస్రావంలోనూ ఆయన వారిని పట్టుకున్నారు. గాయాల కారణంగా 17 రోజుల పాటు ఆయన ఆసుపత్రి పాలయ్యారు. దుండగులను పట్టుకునే క్రమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలకు గానూ ఈ ఏడాది అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పతకాన్ని ప్రకటించారు. ఈ ఏడాది మొత్తం 1037 మందికి ఈ పతకాలు ప్రకటించారు. ఇందులో 213 మందికి పోలీస్ మెడల్స్ ఫర్ గ్యాలంటరీ, 94 మందికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు, 729 మందికి పోలీసు విశిష్ఠ సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను అందజేయనున్నారు. ఈ పురస్కారాల్లో తెలంగాణ నుంచి 21 మందికి, ఆంధ్రప్రదేశ్ నుంచి 25 మందికి ఈ పతకాలు దక్కాయి. తెలంగాణలో ఒకరికి రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం, ఏడుగురికి మెడల్ ఫర్ గ్యాలంటరీ, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకం, 11 మందికి పోలీసు విశిష్ఠ సేవా పతకాలు ఇవ్వనున్నారు. ఇక, ఆంధ్రా నుంచి నలుగురికి మెడల్ ఫర్ గ్యాలంటరీ, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకం, 19 మందికి పోలీసు విశిష్ఠ సేవా పతకాలు అందజేయనున్నారు. ఏపీ నుంచి గ్యాలంటరీ పతకానికి ఇన్‌స్పెక్టర్ షేక్ సర్దార్ ఘని, ఎస్ఐ నవ్వన అరుణ్ కుమార్, రిజర్వ్ ఎస్ఐ మైలాపల్లి వెంకట రామ పరదేశీ నాయుడు, హెడ్ కానిస్టేబుల్ రాజన గౌరీశంకర్‌లు ఎంపికయ్యారు. రాష్ట్రపతి విశిష్ట సేవా పురస్కారాలకు ఐజీ మీసాల రవిప్రకాశ్, ఇన్‌స్పెక్టర్ దాసరి దండు గంగరాజు ఎంపికయ్యారు.

# ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని

**భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన**

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**

న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ పర్వతనేని నియమితులయ్యారు. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న రుచిరా కాంబోజ్ జూన్‌లో రిటైరయ్యారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ పదవిలో హరీశ్ పర్వతనేని నియామకం అనివార్యమైందని స్పష్టం చేసింది. మరికొద్ది రోజుల్లో ఆయన తన పదవి బాధ్యతలు చేపడతారని వివరించింది. ప్రస్తుతం హరీశ్ పర్వతనేని జర్మనీలో భారత రాయబారీగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపింది. 1990, ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారి హరీశ్ పర్వతనేని. 2021, నవంబర్ 6న జర్మనీలో భారత రాయబారీగా ఆయన నియమితులయ్యారు. అంతకుముందు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ఆర్థిక సంబంధాల విభాగంలో అదనపు కార్యదర్శిగా విధులు నిర్వహించారు. గత మూడు దశాబ్దాల పాటు పలు ద్వైపాక్షిక ఆర్థిక వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించారు. అలాగే జీ 20, జీ 7, బ్రిక్స్, ఐబీఎస్ఏలో సైతం ఆయన ముఖ్య భూమిక పోషించారు. తూర్పు ఆసియాతోపాటు విదేశీ ప్రచార విభాగాల్లో కూడా పని చేశారు. బారత ఉప రాష్ట్రపతికి ఓఎస్డీగా, సంయుక్త కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. వివిధ దేశాల్లోని భారత రాయబార కార్యాలయంలో సైతం ఆయన వివిధ హోదాల్లో పని చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంగా హరీశ్ పర్వతనేని గోల్డ్ మెడల్ అందుకున్నారు. అనంతరం కోల్‌కతాలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. పర్వతనేని నందితను హరీశ్ వివాహం చేసుకున్నారు. యునైటెడ్ నేషన్స్‌లో భారత శాశ్వత ప్రతినిధిగా పని చేసిన రుచిర కాంబోజ్.. ఈ ఏడాది జూన్ 1వ తేదీన రిటైరయ్యారు. ఆ పదవిని చేపట్టిన తొలి భారతీయురాలిగా ఆమె ఖ్యాతిని ఆర్జించారు. 1987లో సివిల్స్‌లో టాపర్‌గా రుచిర కాంబోజ్ నిలిచారు. ఉద్యోగ పదవి విరమణ వేళ.. ఎక్స్ వేదికగా స్పందించిన సంగతి తెలిసిందే.

# నేడు 78వ జాతీయ జెండా పండగ





**ఎందరో త్యాగమూర్తుల పుణ్యఫలమే భారతదేశ స్వాతంత్ర్యం**
**మిత్రులకు శ్రేయోభిలాషులకు అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

**పిఠాపురం జూలై 14 పీపుల్స్ మోటివేషన్**

ఒక అల్లూరి సీతారామరాజు ,భగత్ సింగ్ ,సుభాష్ చంద్రబోస్ , లాలా లజపతి రాయ్ ,బాల గంగాధర తిలక్,డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ లాల్ బదూర్ శాస్త్రి,సర్దార్ వల్లభాయ్ పటేల్,మహాత్మా గాంధీ ఇలా చెప్పుకుని పోతే కొన్ని వందల వేలమంది ఈ స్వతంత్రం రావడానికి ఎందరో బలిదానం అయ్యారు చివరకు కొంతమంది బ్రిటిష్ వాళ్ల అరాచక పరిపాలనకు మధ్యలోనే తనువు చాలించారు. అలా పొందిన స్వాతంత్రం నేడు భరతమాత గడ్డ నేడు ఘనంగా జాతీయ జెండా పండుగ నిర్వహిస్తున్నాము అభినవ భారతం నవ భారతంహాఎన్నో పోరాటాలలు ఆత్మత్యాగాలతోహాదాస్య శ్రుంఖలాలను తెంచుకున్న ఘన భారతంహాభారతీయుల గుండెలలో ఇది నవ వసంతంహాఎందరో త్యాగధనుల కలల భారతంహామరెందరో పోరాట వీరుల పౌరుష ఫలితంహాఅమరమైన జీవితాల విలువ మన స్వాతంత్రం స్వేచ్ఛా వాయువు పీల్చుతున్న భారత పౌరులంహాఎందరో త్యాగమూర్తుల పుణ్యఫలం, వీర మరణాలతో భారతదేశానికి నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం నుండి విముక్తి లభించింది. ఆగస్టు 15న భారతదేశపు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా వేడుకగా జరుపుకుంటున్నాం.1947 ఆగస్టు 15న భారతదేశం వందల ఏళ్ళ భానిసత్వాన్ని నుంచి విడుదలైంది. దానికి గుర్తుగా స్వాతంత్రానంతరము ప్రభుత్వం ఆగస్టు 15 తేదిని భారత స్వాతంత్ర్య దినోత్సవంగా ప్రకటించి అమలు చేస్తోంది.బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు. ప్రపంచ రాజకీయాల నేపథ్యంలోనూ, భారతీయ స్వాతంత్ర్య పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14న అర్థరాత్రి సమయంలో స్వాతంత్ర్యం వచ్చింది. భరతమాతను బ్రిటీష్ సామ్రాజ్యాధికారుల నుండి దాస్యవిముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరులు, మహనీయులు తమ ప్రాణాలొడ్డి జీవితాలను అర్పించారు. అందులో చక్రవర్తులు, సాయుధ వీరులు, యువకులు... ఎందరో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే త్యాగం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అలాంటి గొప్ప వీరులకు వారి త్యాగాలకు కృతజ్ఞతలు తెలుపుకుందాం. భావి స్వర్ణ భారతానికి మన వంతుగా భాద్యత వహిద్దాం. అంబేద్కర్ గారు అన్నట్టుగా దేశం అభివృద్ధి చెందడమంటే, అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు.. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి జై హింద్.

స్వాతంత్రం వచ్చింది స్వేచ్ఛ వచ్చింది కానీ ఈ స్వేచ్ఛ వల్ల దీనిని అసరాగా తీసుకొని కొంతమంది ఈ విశ్వంలో నేటి తరం యువత రోజు రోజుకు చెడు అలవాట్లకు చాలా తొందరగా అలవాటు పడుతున్నారు. ముఖ్యంగా మద్యపానం, ధూమపానం, డ్రగ్స్ వరకే ఉన్న ఈ అలవాటు నేడు స్మార్ట్ ఫోన్ ఫోబియాతో మరింత దిగజారిపోయింది. అంతే కాకుండా మరిన్ని చెడు అలవాట్లతో తమ జీవితాలను చేతులారా పాడు చేసుకుంటున్నారు.మారుతున్న స మాజంలో రోజురోజుకూ ఆధునికత కొత్త పుంతలు తొక్కుతోంది. దీంతో కొంతమంది యువత సాంకేతికతను వాడుకొని అంతరిక్షం వైపు అడుగులు వేస్తుంటే.. మరికొందరు పెడదారులు పడుతూ భవిష్యత్తును మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిస చేస్తున్నారు. సమాజంలో ఉన్నత స్థితికి చే రుకోవాలనే తల్లిదండ్రుల కలలన్నీ కల్లలు చేస్తూ కన్నీరు మిగులుస్తున్నారు. అధికారి యంత్రాంగం మాత్రం చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. స్వతంత్రం వచ్చిందని స్వేచ్ఛగా తల్లిదండ్రులు పిల్లలను బయటకు పంపిస్తుంటే వారి చేసే అరాచకాలు వేరు. రకరకాల చెడు అలవాట్లు కు బానిసై చివరకు కొంతమంది కటకటాల పాలవుతున్నారు. దాని కారణం సమాజం స్వేచ్ఛ ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరించే రోజులు వచ్చాయి హత్య లు మానభంగాలు ఇలా ఒకటేంటి చెప్పుకపోతే ప్రతిరోజు చూస్తున్నాం చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు వదలని కామాంధులు ఇప్పటికైనా మారండి ఈ స్వతంత్రం కోసం కొన్ని వేలమంది బలిదానం అయ్యారు. వారి ఆశయానికి ఊపిరి పొయ్యండి.

# నగరంలో నేరాలపై ఉక్కుపాదం

**డ్రగ్స్ నివారణకు ప్రత్యేక దృష్టి**
**డ్రగ్స్, చైన్ స్నాచింగ్, సెల్ ఫోన్ చోరీలపై నజర్**
**పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్) :**

నగరంలో నేరాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డ్రగ్స్, చైన్ స్నాచింగ్, సెల్ ఫోన్ చోరీలు, దొంగతనాలు సహా పలు నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉంటూ నిఘా పెట్టామని అన్నారు. డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. తాజాగా రాజేంద్రనగర్‌లో ముగ్గురు డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టు చేసినట్లు సీపీ తెలిపారు. నిందితుల నుంచి పలు రకాల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి పలు నేరాలకు సంబంధించిన వివరాలను సీపీ శ్రీనివాస్ రెడ్డి వివరించారు.ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..'రాజేంద్రనగర్‌లో నివాసం ఉంటున్న డ్రగ్ పెడ్లర్ అనాస్ ఖాన్‌పై కొన్ని రోజులుగా నిఘా పెట్టాం. అనాజ్ ఖాన్, నైజీరియాకు చెందిన వ్యక్తి, మరో నిందితుడు రాజేంద్రనగర్ ప్రాంతంలో తరచూ ఒక చోట కలుస్తున్నారే సమాచారం అందింది. ఈ మేరకు నార్కోటిక్ బ్యూరో బృందం, బంజారాహిల్స్ పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.10కోట్ల విలువైన ఆరు రకాల డ్రగ్స్ సీజ్ చేశాం. వారి నుంచి కొకైన్ 36గ్రాములు, ఓఆఓం 140గ్రాములు, ఎక్స్‌టీసీ మాత్రలు 9, ఒ÷ూఆ బ్లాట్‌లు 6, చరస్ 32గ్రాములు, మియావ్-మియావ్ 41గ్రాములు, అలాగే కారు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నాం' అని వెల్లడించారు. అరెస్టయిన నిందితుల్లో నైజీరియాకు చెందిన ఓఫోజర్ సండే ఎజిక్, డెలివరీ బాయ్ సైఫ్, డ్రగ్ పెడ్లర్ అనాజ్ ఖాన్ ఉన్నారు. అయితే నైజీరియాకు చెందిన వ్యక్తి కెమికల్ ఇంజినీరింగ్‌లో డిఎ÷-లొమా చేశాడు. 2016లో స్పోర్ట్స్ వీసాపై భారత్‌కు వచ్చి ఇక్కడే ఉండిపోయాడు. ఇతను మె?దట్లో న్యూ ఢిల్లీలోని ఆల్ స్టార్స్ ఆఫ్రికన్ స్పోర్ట్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అనంతరం 2018వ సంవత్సరంలో బెంగళూరుకు మారాడు. ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ద్వారా ఆదాయం లేకపోవడంతో డ్రగ్స్ సప్లయర్‌గా మారాడు. బెంగళూరులో తక్కువ ధరకు నైజీరియన్ల నుంచి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో రెట్టింపు ధరకు అమ్మే వాడు. మరో నిందితుడు అనాస్ ఖాన్ మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తి. ఇతను డ్రగ్స్‌కు బానిస అయ్యాడు. 2022వ సంవత్సరంలో నగరానికి వచ్చాడు. నైజీరియా వ్యక్తి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నాడు. డెలివరీ బాయ్ సైఫ్ ఖాన్ తన సోదరుడు కావడంతో అతని సహాయంతో వాటిని నిర్ణీత లోకేషన్‌కు సరఫరా చేయిస్తున్నాడు. ముగ్గురు నిందితులను పట్టుకున్న పోలీసు బృందానికి రూ.3లక్షల రివార్డు ప్రకటించినట్లు సీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నగరంలో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్న సీపీ తెలిపారు. చోరీ చేసిన సెల్ ఫోన్లను కొనుగోలు చేస్తున్న వారిని గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. 25మందికి పైగా ప్రధాన నిందితులను గుర్తించి అరెస్టు చేసినట్లు వెల్లిడించారు. సెల్ ఫోన్ల చోరీ సమయంలో నిందితులు ప్రాణాలు కూడా తీస్తున్నారని పేర్కొన్నారు. వరస చోరీల నేపథ్యంలో డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నట్లు సీపీ చెప్పుకొచ్చారు. గతంలో పోల్చుకుంటే దొంగతనాల సంఖ్య తగ్గినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వరస డెకాయ్ ఆపరేషన్ల ద్వారా 27మంది చైన్ స్నాచర్లను పట్టుకున్నట్లు సీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చైన్ స్నాచింగ్, మొబైల్ ఫోన్ స్నాచింగ్ కేసుల్లో చాలా వరకు రిసీవర్స్ ఆట కట్టించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మధ్య కాలంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో స్నాచింగ్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు గుర్తించామని అన్నారు. అయితే తాజాగా వీటిపై కఠిన చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ కేసులపై చేపట్టిన ఆపరేషన్‌లో రెండు ఓపెన్్ ÷ర్ చేసిన ఘటనలు కూడా ఉన్నాయని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం స్నాచింగ్ కేసులు పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు చెప్పుకొచ్చారు. ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్య్ర దినోత్సవానికి గోల్కొండ కోటలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు సీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# ఉచిత ఇసుక పాలసీపై దుష్ప్రచారం

**వైసిపి నేతల తప్పడు ప్రచారాలు తిప్పికొట్టాలి**
**టిడిపి నేతలతో బాబు వీడియో కాన్ఫరెన్స్**

**అమరావతి,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన నూతన ఇసుక విధానంపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా ఇసుక దోచుకున్నారని, మద్యం దుకాణాల ద్వారా వైసీపీ నేతలు అక్రమంగా సంపాదించారని సీఎం మండిపడ్డారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెనీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన ఉచిత ఇసుక విధానంపై వైసీపీ నేతలు బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల మాటలు నమ్మె?ద్దంటూ ఆయన ప్రజలకు సూచించారు. శాండ్ అవసరమైన వారు కూలీ, సీనరేజ్, రవాణా ఖర్చులు మాత్రమే చెల్లించి తెచ్చుకోవచ్చని తెలిపారు. త్వరలో అన్ని సచివాలయాల్లో ఆన్‌లైన్ ద్వారా ఇసుక బుక్ చేసుకునే సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఎపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన 60రోజుల పాలనలో ఆర్థిక ఇబ్బందులు, వాటి పరిష్కారంపై దృష్టి సారించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఇక నుంచి ప్రతి శనివారం రోజున ప్రజా సమస్యలపై స్థానిక నేతలు వినతులు స్వీకరించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోందని, మనం మళ్లీ గెలవాలంటే నేతలు నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. గాడితప్పిన రాష్ట్రాన్నిబాగు చేయాలనే సంకల్పంతో అందరూ కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు స్పష్టం చేశారు.

# హై మైలేజీ ఇచ్చే స్కూటర్లు ఇవే

బైక్ లవర్స్‌కు గుడ్ న్యూస్. చాలా మంది అధిక మైలేజీ ఇచ్చే స్కూటర్ల కోసం ఎదురుచూస్తుంటారు. మార్కెట్లో అలాంటి బైక్ ఎప్పుడు వస్తుందా అని తెలుసుకుంటూ ఉంటారు. అందుకే టూవీలర్లకు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. ప్రతి ఏటా కూడా టూ వీలర్లను కొనుగోలు చేస్తున్న వారి సంఖ్య దేశంలో పెరుగుతూ వస్తోంది. వాహనాల్లో అడ్వాన్స్ ఫీచర్లు అందుబాటులోకి రావడం వల్ల, మహిళలు కూడా ఎక్కువ మంది వాహనాలను వినియోగించడం వల్ల టూ వీలర్ల మార్కెట్ భారీగా పెరిగింది. దీంతో స్కూటర్లు భారీగా అమ్ముడవుతున్నాయి. అయితే చాలా మంది అత్యధిక మైలేజీ ఇచ్చే బెస్ట్ స్కూటర్ల కోసం వెతుకుతున్నారు. మరి అలా మైలేజ్ ఇచ్చే వాహనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. యమహా ఫాసినో 125పై హైబ్రిడ్ స్కూటర్ లీటర్‌కు 68 కిలోమీటర్ల మైలేజీని ఇస్తోంది. ఇదే ఇప్పుడు మొదటి స్థానంలో ఉందని చెప్పాలి. 99 కేజీల బరువున్న ఈ స్కూటర్ ధర రూ.79,900లు మాత్రమే. హోండా యాక్టివా 6జీ వాహనానికి కూడా మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఇది దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్‌గా చెప్పొచ్చు. లీటరుకు 60 కిలోమీటర్ల మైలేజీని ఇది ఇస్తుంది. టీవీఎస్ జుపిటర్ 125 స్కూటర్ కూడా మంచి బ్రాండ్‌గా కొనసాగుతోంది. అయితే యాక్టివాకు ఉన్న సేల్స్ దీనికి అస్సలు ఉండవని చెప్పాలి. ఇది లీటరుకు 60 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. సుజుకీ బర్గ్‌మన్ స్ట్రీట్ 125 స్కూటర్ స్టైలిష్ డిజైన్‌తో ఉండటం వల్ల దీనికి చాలా మంది కొనుగోలు చేస్తున్నారు.




## జీతం తీసుకోకుండానే పని చేస్తున్న అంబానీ..



రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ఆసియాలోనే అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త, ప్రపంచ బిలియనీర్ల జాబితాలో 11వ స్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ వార్షిక నివేదికలో కోవిడ్-19 మహమ్మారి ప్రారంభమైనప్పటి నుండి ముఖేష్ అంబానీ ఎటువంటి జీతం తీసుకోలేదని వెల్లడించింది. 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి అతని జీతం జీరో. జీతం తీసుకోనప్పటికీ, అంబానీ తన వాటాలను కూడా విక్రయించడు. అందుకే అతను తన ఖర్చులను ఎలా నిర్వహిస్తాడో తెలుసుకుందాం. ముఖేష్ అంబానీ ప్రధాన ఆదాయ వనరు డివిడెండ్. డివిడెండ్ అనేది దాని వాటాదారులకు పంపిణీ చేయబడిన కంపెనీ లాభంలో ఒక భాగం. ఉదాహరణకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.1,000 కోట్ల లాభాన్ని ఆర్జిస్తే, అది కంపెనీలో రూ.500 కోట్లను తిరిగి పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే మిగిలిన రూ.500 కోట్లను తన వాటాదారులకు పంపిణీ చేయవచ్చు. ముఖ్యమైన వాటాదారుగా, అంబానీ ఈ డివిడెండ్లలో గణనీయమైన భాగాన్ని అందుకుంటారు. రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో అంబానీ, అతని కుటుంబానికి 50.39% వాటా ఉంది. ప్రత్యేకించి ముఖేష్ అంబానీ 0.12% షేర్లను కలిగి ఉన్నారు. ఇది 80 లక్షల షేర్లకు సమానం. అతని తల్లి కోకిలాబెన్ అంబానీ, భార్య నీతా అంబానీ, పిల్లలు ఆకాష్, ఇషా, అనంత్ అంబానీలతో సహా అతని కుటుంబం కూడా గణనీయమైన వాటాలను కలిగి ఉంది. రిలయన్స్ సాధారణంగా ప్రతి షేరుకు రూ.6.30 నుండి రూ.10 వరకు డివిడెండ్‌లను సంవత్సరానికి పంపిణీ చేస్తుంది. అందువల్ల, డివిడెండ్‌ల ద్వారానే అంబానీ సంపాదన గణనీయంగా ఉంటుందని సాంప్రదాయిక అంచనా కూడా సూచిస్తుంది. డివిడెండ్లతో పాటు, అంబానీ ఇతర వెంచర్ల నుండి సంపాదిస్తారు.

## దీర్ఘకాలానికి మన మార్కెట్లు భేష్



యూనియన్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) ఈ నెల 20న కొత్త మ్యూచువల్ ఫండ్ పథకాన్ని ప్రారంభిస్తోంది. మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ పేరుతో ప్రారంభించే ఈ పథకం నిధుల్లో 60 నుంచి 85 శాతం మార్కెట్ పరిస్థితులను బట్టి ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు యూనియన్ ఎంఎఫ్ సీఈఓ మధు నాయర్ చెప్పారు. మిగతా నిధులను పెద్దగా నష్టభయం (రిస్క్) లేని బంగారం, వెండి ఈటీఎఫ్‌లు, రుణ పత్రాల్లో మదుపు చేస్తామన్నారు. ఈ పెట్టుబడి వ్యూహంతో మల్టీ అసెట్స్ అలోకేషన్ ఫండ్ ద్వారా మదుపరులు మంచి రాబడులు పొందే అవకాశం ఉంటుందన్నారు. సెప్టెంబరు 3 వరకు సబ్‌స్క్రిప్షన్స్ స్వీకరించే ఈ పథకం ద్వారా రూ.1,000 కోట్లకుపైగా సమీకరించాలని యూనియన్ ఎంఎఫ్ భావిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం యూనియన్ యాక్టివ్ మూమెంటమ్ ఫండ్ పేరుతో మరో కొత్త పథకాన్ని ప్రారంభించే యోచన ఉందన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఇప్పటికే సెబీకి సమర్పించినట్టు చెప్పారు. పసిడి భవిష్యత్ భేష్: అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తే పసిడి ధర మరింత పెరిగే అవకాశం ఉందని నాయర్ చెప్పారు. అంతర్జాతీయ ఉద్రిక్తతలూ ఇందుకు దోహదం చేస్తాయన్నారు. వచ్చే ఐదేళ్లలో పసిడి మదుపరులకు మంచి లాభాలు పంచే అవకాశం పుష్కలంగా ఉందన్నారు. కాగా దేశీయ స్టాక్ మార్కెట్ విలువలు.. ప్రస్తుతం కొద్దిగా అతిగానే కనిపిస్తున్నట్టు నాయర్ చెప్పారు. దీర్ఘకాలానికి చూస్తే మాత్రం మన స్టాక్ మార్కెట్‌కు ఎలాంటి ఢోకా లేదన్నారు. వేగంగా పెరుగుతున్న జీడీపీ వృద్ధి రేటు, వ్యక్తిగత ఆదాయాలు ఇందుకు దోహదం చేస్తాయన్నారు. ప్రస్తుతం ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న మన దేశం వచ్చే మూడు నాలుగేళ్లలో మూడో స్థానానికి ఎదగనున్న విషయాన్ని నాయర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## కల్లోలం నుంచి తేరుకున్న ఆదానీ..



భారత షేర్ మార్కెట్ లో ఒడిదుడుకులను సృష్టించేందుకు అమెరికన్ షార్ట్ సెల్లర్ సంస్థ పన్నిన పన్నాగం వీడినట్లు కనిపిస్తోంది. అదానీ ఆఫ్‌షోర్ ఫండ్స్‌లో సెబీ చైర్ పర్సన్ మధాబీ పూరి బుచ్‌కు వాటాలు ఉన్నాయన్న సంచలన విషయాలను హిండెన్‌బర్గ్ వివరించింది. కానీ ఇటు బుచ్, అటు అదానీ ఈ నివేదికను ఖండించారు. అమెరికన్ షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్ బర్గ్ నివేదికపై భారత స్టాక్ మార్కెట్ సోమవారం (ఆగస్ట్ 12) స్వల్ప ప్రభావాన్ని చూపింది, దీని కారణంగా రోజంతా గందరగోళం నెలకొంది. బలమైన పతనంతో ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీలు అకస్మాత్తుగా వేగంగా పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఆ తర్వాత మార్కెట్ ముగిసే సమయానికి ఈ బూమ్ మళ్లీ పతనంగా మారింది. ఇది ఇలా ఉండగా.. భారతీయ బిలియనీర్ గౌతమ్ అదానీ కంపెనీల షేర్లు గణనీయంగా క్షీణించాయి. అయితే మంగళవారం, అదానీ గ్రూప్ లోని అన్ని కంపెనీల షేర్లు బూమ్ తో గ్రీన్ మార్క్ పై ప్రారంభమయ్యాయి. ఒకవైపు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ 55.42 పాయింట్లు నష్టపోయి 79,593.50 వద్ద, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 0.70 పాయింట్లు క్షీణించి 24,346.30 వద్ద ప్రారంభమయ్యాయి. మార్కెట్ ప్రారంభంతో 1711 షేర్లు లాభపడగా, 693 షేర్లు క్షీణించాయి. శనివారం (ఆగస్ట్ 10) హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఒక కొత్త నివేదికను విడుదల చేసింది, ఇది మార్కెట్ రెగ్యులేటర్ సెబీ చీఫ్ మాధాబీ పూరి బుచ్ గురించి. ఈ సారి కూడా అమెరికన్ షార్ట్ సెల్లర్ ఈ నివేదికలో గౌతమ్ అదానీ గురించి ప్రస్తావించింది. దీని ప్రభావం సోమవారం అదానీ స్టాక్స్ పై విపరీతంగా కనిపించడంతో ప్రారంభ ట్రేడింగ్ లో అన్ని స్టాక్స్ రెడ్ (నష్టాల్లో) మార్క్ పై ట్రేడయ్యాయి. అయితే మార్కెట్ ముగిసే సమయానికి వాటిలో కొన్ని రివర్స్ గా మారి గ్రీన్ (లాభాల్లోకి) జోన్ లోకి ప్రవేశించగా, మంగళవారం గౌతమ్ అదానీ నేతృత్వంలోని స్టాక్ మార్కెట్ లో లిస్టయిన అన్ని కంపెనీల షేర్లు జోరును చూస్తున్నాయి.

## ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేవారికి షాక్..

ఫిక్స్ డిపాజిట్ అనేది స్థిరమైన వడ్డీతో కచ్చితంగా రాబడిని అందించే ఓ అద్భుత పెట్టుబడి పథకం. చాలా మంది పెట్టుబడిదారులు దీనిపైనే మొగ్గుచూపుతూ ఉంటారు. గత రెండేళ్లలో ఎఫ్‌డీ వల్ల లాభాలను పొందిన వారు చాలా మంది ఉన్నారు. ఈ రెండేళ్లలో ఎక్కువ కాలం పాటు వడ్డీ రేట్లు తగ్గలేదు. దీంతో మంచి లాభాలనే పొందారు. అయితే ఎప్పుడూ ఇలానే ఉండదని కూడా వారికి తెలుసు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును సాధారణంగానే ఉంచడంతో వడ్డీ రేట్లు కూడా ఎక్కువగానే కొనసాగాయి. అయితే రాబోయే రోజుల్లో అలాంటి పరిస్థితి ఉండదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వడ్డీ రేట్లు ఇకపై తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇలాంటి సమయంలో ఎఫ్‌డీ పెట్టుబడిదారులు చేయాల్సిన పనుల గురించి ఆర్థిక నిపుణులు కొన్ని విషయాలను చెప్పారు. జపాన్, యుఎస్ లల్లో ఇప్పటికే వడ్డీ రేట్లు తగ్గించే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. దీంతో ఆర్బీఐ కూడా వడ్డీ రేటును తగ్గించేందుకు చూస్తోంది. యుఎస్ ఫెడ్ షెడ్యూల్డ్ మీటింగ్ తర్వాత ఎఫ్‌డీ వడ్డీ రేటు తగ్గింపు ఉండనుంది. అంటే ఈ ఏడాది సెప్టెంబర్ నుంచే వడ్డీ రేట్లు తగ్గొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. 2026 ఆర్థిక ఏడాది చివరి నాటికి ఇండియాలో 100 బీపీఎస్ వరకూ ఎఫ్‌డీ రేటు తగ్గింపు ఉండొచ్చని ఆర్థిక నిపుణులు చెబుతన్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం జూన్ నెలవరకూ తగ్గుతూ వచ్చింది. అయితే జూన్ లో మళ్లీ 5.08 శాతం పెరగడంతో వడ్డే రేట్లు ఇప్పట్లో తగ్గవని పలువురు చెబున్నారు.



## క్లినికల్ ట్రయల్స్ లేకుండానే ఔషధాలు



న్యూఢిల్లీ : విదేశీ ఔషధ కంపెనీలకు మోడీ సర్కార్ దాసోహం వహిస్తోంది. ఎలాంటి ప్రయోగాలు లేకుండానే కేంద్రం అడ్డగోలుగా ఔషధాలకు అనుమతులు జారీ చేస్తోంది. స్థానిక క్లినికల్ ట్రయల్స్ లేకుండా అడిగిందే తడువుగా అవకాశాలు కల్పిస్తోంది. కొన్ని రకాల మందులకు దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే ఇక్కడ విడుదల చేయడానికి ఫార్మా కంపెనీలకు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) అనుమతులు ఇస్తుంది. దీన్ని భారత ఆర్థిక, వ్యాపార విశ్లేషణల సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) గుర్తించి తీవ్రంగా వ్యతిరేకించినట్లు ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనంలో తెలిపింది. ఇలాంటి ఔషదాలు రోగులపై చెడు ప్రభావాలను చూపడంతో పాటుగా దేశీయ ఫార్మా పరిశ్రమను దెబ్బతీయనుందని జిటిఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది. 'భారత ప్రత్యేకమైన జన్యు వైవిధ్యాన్ని పట్టించుకోకుండా ఇచ్చిన అనుమతులు ఊహించని స్థాయిలో రోగుల భద్రత, ఆరోగ్యంపై ప్రభావం చూపనున్నాయి. దేశీయ కంపెనీలకు బహుళజాతి సంస్థల నుండి పోటీ పెరగనుంది. ఇది స్థానిక ఫార్మా కంపెనీలు, కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ (క్రాస్) వృద్ధికి విఘాతం కల్పించనుంది.' అని జిటిఆర్ఐ పేర్కొంది. జిటిఆర్ఐ ప్రకారం.. విభిన్న జనాభా కలిగిన అమెరికా, యూరప్ ప్రజల జన్యు నిర్మాణంతో పోల్చితే భారతీయులు భిన్నంగా ఉంటారు. ఈ క్రమంలో కొత్త మందులు భారతీయ రోగులకు సురక్షితంగా, ప్రభావవితంగా ఉన్నాయని నిర్ధారించడానికి స్థానిక పరిశోధనలు (క్లినికల్ ట్రయల్స్) చాలా అవసరం. అరుదైన వ్యాధులకు సంబంధించిన మందులు, జన్యు, కణ చికిత్సలు, మహమ్మారి సంబంధిత చికిత్సలు సహా ఐదు రకాల కొత్త ఔషధాలకు స్థానిక క్లినికల్ ట్రయల్స్ నుంచి డిజిసిఐ మినహాయింపు ఇచ్చింది. ఈ మందులు చాలా వేగంగా అభివృద్ధి చేయబడటంతో పాటుగా ప్రయోగంలోకి తీసుకొచ్చారు. "కొన్ని ఔషధ కంపెనీలు విదేశాల్లో ఆమోదం పొందుతాయి. కానీ పేటెంట్ రక్షణ, ఏదైనా తప్పు జరిగితే పరిహారం గురించి ఆందోళనలు నెలకొన్న ప్రాంతాల్లో ఈ ఔషధాలను అక్కడ విక్రయించకూడదని కంపెనీలు భావిస్తాయి.

## బీవోబీ మాన్‌సూన్ డిపాజిట్ స్కీం

న్యూఢిల్లీ : దేశీయ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) డిపాజిట్‌దారులకు ప్రత్యేక స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. మాన్‌సూన్ ధమాఖా పేరుతో ప్రవేశపెట్టిన ఈ స్కీం కింద అత్యధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. 399 రోజుల కాలపరిమితితో డిపాజిట్ చేసినవారికి 7.25 శాతం వడ్డీను చెల్లించనున్నది. అలాగే 333 రోజుల కాలపరిమితి కలిగిన మరో డిపాజిట్ స్కీంపై కూడా 7.15 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. దీంతోపాటు ఈ నెల 13 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల డిపాజిట్లపై వడ్డీరేట్లలో పలు మార్పులు చేసింది. ఏడు రోజుల నుంచి 10 ఏండ్లలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటు 4.25 శాతం నుంచి 7.25 శాతం మధ్యలో చెల్లిస్తున్నది. సీనియర్ సిటిజన్లకు మరో అర శాతం అధనంగా 4.75 శాతం మొదలుకొని 7.75 శాతం గరిష్ఠ స్థాయిలో ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. రూ.3 కోట్ల లోపు డిపాజిట్లకు మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నదని పేర్కొంది. అలాగే ఇప్పటికే ఫెడరల్ బ్యాంక్, పీఎన్‌బీ, కర్ణాటక బ్యాంక్, యూబీఐలు తమ వడ్డీరేట్లలో మార్పులు చేశాయి కూడా.

## ఫ్లాటుగా దేశీయ మార్కెట్ సూచీలు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం స్వల్ప లాభనష్టాల మధ్య దోబూచులాడుతూ ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. ఉదయం 9.20 సమయానికి నిఫ్టీ 5 పాయింట్ల లాభంతో 24,144, సెన్సెక్స్ 16 పాయింట్ల లాభంతో 78,972 వద్ద ట్రేడవుతున్నాయి. మార్క్సన్ ఫార్మా, ఎస్‌జేవీఎన్ లిమిటెడ్, వీగార్డ్ ఇండియా, మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్స్, అజంతా ఫార్మా షేర్లు లాభాల్లో ఉండగా.. డిష్‌మన్ కార్బోజెన్, అహ్లువాలియా కాంట్రాక్ట్స్, హెచ్‌ఈజీ, మ్యాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎంటీఏఆర్ టెక్నాలజీస్ షేర్ల ధరలు కుంగాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.92 వద్ద ట్రేడవుతోంది. నేడు ఆసియా-పసిఫిక్ మార్కెట్ ప్రధాన సూచీలు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. చైనాకు చెందిన షాంఘై, జపాన్‌కు చెందిన నిక్కీ నష్టాల్లో ఉండగా దక్షిణ కొరియాకు చెందిన కోస్పీ, ఆస్ట్రేలియాకు చెందిన ఏఎస్ఎక్స్ 200 సూచీలు లాభాల్లో ఉన్నాయి. మరోవైపు సెబీ ఛైర్‌పర్సన్‌పై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణల్లో కీలకమైన ఆఫ్‌షోర్ ఫండ్ తమ దేశంలో లేదని మారిషస్‌కు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ కమిషన్ స్పష్టం చేసింది. డొల్ల కంపెనీల సృష్టికి తమ దేశం అనుమతినివ్వదని పేర్కొంది.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు

**కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం కొరవడింది**
**నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు**
**మాజీమంత్రి కెటిఆర్ ఘాటు విమర్శలు**



**హైదరాబాద్,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.. ప్రజా పాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకు పోయిన తాజా మాజీ సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో.. ప్లలెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారింది. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయి. పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే.. ?? అని కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయితీలకు ఠంచన్‌గా రూ.275 కోట్లు విడుదల చేశాం. నేడు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1800 మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు. 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామపంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారు..? ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ.2100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు.. 12,769 పంచాయితీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4305 కోట్లని అంచనా. వాటి పరిస్థితి ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యం.. కాంగ్రెస్ పాలనలో.. ప్లలెల్లో పాలన పూర్తిగా పడకేస్తే.. ఇక పట్టణాలు పెను సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రేటర్ తోపాటు.. రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి. రాష్ట్ర బ్జడెట్ లో జీహెచ్ఎంసీకి అరకొర నిధులు కేటాయించడంతో.. మహానగరంలో అభివృద్ధి పనులు పూర్తిగా మూలనపడిన మాట వాస్తవం కాదా.. కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాపాలనలో.. పల్లె ప్రగతికి పాతరేసి.. పట్టణ ప్రగతిని అడ్రస్ లేకుండా చేసిన మాట నిజం కాదా.. అని కేటీఆర్ అడిగారు. ÷ున్సిపాలిటీల్లో పెండింగ్ పనులకు మోక్షం లేదు.. కొత్త పనులకు ప్రణాళిక లేదు. నిధులు లేక పూర్తిగా నీరసించిన మున్సిపాలిటీల్లో కనీసం అత్యవసర మరమ్మత్తులకు కూడా పైసలు లేకపోవడం దుర్మార్గం కాదా..? వర్షాకాలంలో అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రతినిత్యం అవస్థలు పడుతున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారు..? మున్సిపాలిటీల్లో రూ.1200 కోట్లకుపైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖకే ఈస్థాయిలో నిధుల కొరత ఉంటే.. ఇక ఇతర శాఖల దుస్థితి ఏమిటి..? అని కేటీఆర్ మండిపడ్డారు. ఆగష్టు 15 లోపు బకాయిలు చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతున్న మున్సిపల్ కాంట్రాక్టర్ల కష్టాలను తీర్చే తీరిక ఈ ప్రభుత్వానికి ఉందా..? కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నుంచి పురపాలక శాఖను ఇప్పటికైనా గ్టటెక్కించే ధైర్యం ఉందా..? మున్సిపాలిటీల్లో దెబ్బతిన్న రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీల మరమ్మత్తులను యుద్ధప్రాతిపదికన చేపట్టే ఆలోచన ఉందా..? బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు పచ్చగా కళకళలాడిన ప్లలెలు, ప్రగతిపథంలో దూసుకుపోయిన పట్టణాలు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షోభంలో కొట్టుమిట్టాడటం మీ అసమర్థతకు, పాలనా వైఫల్యాలకు నిలువెత్తు నిదర్శనం.. మీ చేతకానితనాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందనే విషయాన్ని మరిచిపోకండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ

**తెలంగాణ నుంచి పోటీకి కాంగ్రెస్ ఖరారు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ ని కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. కె.కేశవరావు రాజీనామాతో తెలంగాణలో రాజ్యసభ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధమైంది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ఈ ఖాళీలకు సంబంధించి సెప్టెంబరు 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘంఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్ తస(భాజపా), మీసా భారతి (ఆర్జేడీ), వివేక్ ఠాకుర్ (భాజపా), దీపేంద్రసింగ్ హుడా (కాంగ్రెస్), ఉదయన్ రాజే భోస్లే (భాజపా), కె.సి.వేణుగోపాల్ (కాంగ్రెస్), బిప్లబ్ కుమార్ దేబ్ (భాజపా) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారి రాజీనామాలతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి. అలాగే తెలంగాణలో భారాస తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతో, ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేయడంతో ఆ స్థానాలకూ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

# ఇంకెన్నాళ్లీ ఆర్థిక అసమానతలు

**వ్యవసాయరంగం పురోగమిస్తేనే అభివృద్ధి సాధ్యం**
**వ్యయసాయాధారిత పరిశ్రమల స్థాపన లక్ష్యం కావాలి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయలేనంత కాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని గత ఫిబ్రవరి 27న మహారాష్ట్రలోని యవత్మాల్‌లో మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. అంతెందుకు ఇటీవల నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీకి గత సంవత్సరం కంటే రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.41,500 కోట్లు పోను, మిగిలింది కేవలం రూ. 44,500 కోట్లు. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు.

# ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి**
**పోరాట యోధుల కలలు సాకారం చేసుకోవాలి**
**పీడకలను మిగిల్చిన దేశ విభజన**
**స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):**

దేశం కోసం త్యాగాలు చేసిన వారికి సెల్యూట్ చేస్తున్నానని భారత రాష్ట్రపది ద్రౌపది ముర్ము అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. పోరాటంలో పాల్గొన్న వారి కలలు సాకారం కావాలన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్‌ను గుర్తు చేసుకున్నారు. స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె దేశ ప్రజలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశం స్వాతంత్యం÷-ర కోసం ప్రతి ఒక్క వర్గం పోరాటం చేసిందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం గర్వకారణమని చెప్పారు. ఎందరెందరో సమరయోధుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్య్ర సిద్ధించిందని, భగత్ సింగ్, చంద్రశేఖర్, ఆజాద్, సుఖదేవ్ వంటి స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలు నిరుపమానమని రాష్ట్రపతి ఈ సందర్భంగా కొనియాడారు. ఆగస్టు 14వ తేదీన దేశ విభజన నాటి పీడకలను స్మరించుకునే రోజు ఇదని, విభజన సమయంలో వేలాది మంది బలవంతంగా దేశం విడిచివెళ్లారని, అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నాటి ట్రాజెడీని స్ఫురణకు తెచ్చుకుని, సమష్టిగా బాధిత కుటుంబాలకు బాసటగా నిలవాలని అన్నారు. రాజ్యాంగ విలువలతో భారత్ ముందుకు వెళుతోందని చెప్పారు. ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికలు మానవ జాతి చూసిన అతిపెద్ద ఎన్నికల కసరత్తు అని పేర్కొన్నారు. విజయవంతంగా ఎన్నికలను నిర్వహించడం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య శక్తులను బలోపేతం చేస్తుందన్నారు. ఎన్నికలు శక్తివంతమైన ప్రజాస్వామ్యాన్ని ప్రస్ఫుటం చేశాయని.. ఎన్నికలు సజావుగా నిర్వహించిన ఈసీకి అభినందనలు తెలిపారు. ఎండ వేడిని తట్టుకొని ఓటర్లకు సహకారం అందించిన అధికారులు, భద్రతా సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో త్రివర్ణాన్ని ఆవిష్కరించడం ఉత్కంఠభరితమైన అనుభూతిని కలిగిస్తోందన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకోవడానికి దేశం సిద్ధమవుతున్నందుకు నేను సంతోషిస్తున్నానన్నారు. త్రివర్ణ రంగులజెండా ఎగురవేయడం ఎల్లప్పుడూ మన హృదయాలను పులకింపజేస్తుందన్నారు. దేశవ్యాప్త ఉద్యమంగా జరిగిన స్వాతంత్య పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయన్నారు. గిరిజనుల్లో తిల్కా మాంఝీ, బిర్సా ముండా, లక్ష్మణ్ నాయక్ తదితరుల త్యాగాలకు ఇప్పుడు ప్రశంసలు దక్కుతున్నాయన్నారు. బిర్సా ముండా జన్మదినాన్ని దేశం జనజాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. వచ్చే ఏడాది ఆయన 150వ జయంతి వేడుకలు జాతీయ పునరుజ్జీవనానికి ఆయన చేసిన కృషిని మరింత గౌరవించే అవకాశంగా ఉంటుందని పేర్కొన్నారు. దేశం విభజన భయాందోళనలను గుర్తుచేసుకునే రోజు ఆగస్టు 14న విభజన్ విభిషిక స్మృతి దివస్‌ను పాటిస్తున్నదని.. దేశ విభజనతో లక్షలాది మంది వలసల వెళ్లారని, లక్షలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. కేంద్రం సామాజిక న్యాయానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తుందని.. ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని పేర్కొన్నారు. దేశ గౌరవం, ఐక్యతను చాటే ఈ వేడుక మనకందరికీ గర్వకారణమని అన్నారు. ఆర్థిక, క్రీడా, మౌలిక వసతుల కల్పన తదితర రంగాల్లో దేశం సాధించిన విజయాలను తన ప్రసంగంలో రాష్ట్రపతి ప్రశంసించారు. స్వాతంత్య్ర సమరయోధులకు నివాళిగా కొత్త క్రిమినల్ చట్టాలను ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని రాష్ట్రపతి అన్నారు. ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, గత కొన్నేళ్లుగా మౌలిక సదుపాయాల రంగంలో ఎంతో పురోగతి సాధించామని, రోడ్లు, హైవేలు, రైల్వేలు, నౌకాశ్రయాలతో సహా వివిధ రంగాల్లో మౌలిక వసతుల కల్పన కొత్తపుంతలు తొక్కిందని అన్నారు. 2020లో ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం ఫలితాలను ఇవ్వడం మొదలుపెట్టిందన్నారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారతదేశం దూసుకువెళ్తోందన్నారు. రైతులు, కార్మికులు, దూరదృష్టి కలిగిన పాలసీ మేకర్లు, పారిశ్రామిక వేత్తలు, విజనరీ నాయకత్వ కఠోర శ్రమవల్లే ఇది సాకారమవుతోందని ప్రశంసించారు. పారిస్ ఒలింపిక్స్‌లో విజయాలు సాధించిన భారతీయ అథ్లెట్లు, టీ-20 వరల్డ్ కంప్ సాధించిన టీమ్ ఇండియాకు రాష్ట్రపతి తన ప్రసంగంలో అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్‌ను రాష్ట్రపతి ప్రశంసించారు. దేశవ్యాప్తంగా కోటి మందికి పైగా యువతకు వర్క్ ఎక్స్‌పీరియన్స్, స్కిల్ డవలప్‌మెంట్‌కు ఈ స్కీమ్ ఉద్దేశించిందని చెప్పారు. మహిళలు సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, నారీశక్తిని విస్తరించేందుకు నిర్విరామ కృషి చేస్తోందని అన్నారు.

# వినేశ్ ఫోగాట్‌కు కాస్‌లో నిరాశ

**అప్పీల్‌ను తిరస్కరించిన కాస్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్) :**

భారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌కు కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ లో నిరాశ ఎదురైంది. పారిస్ ఒలింపిక్స్‌లో తనపై అనర్హతను సవాలు చేస్తూ వినేశ్ చేసిన అప్పీల్‌ను కాస్ కొట్టివేసింది. ఫైనల్‌కు చేరిన తర్వాత అనర్హత వేటు వేయడంతో తనకు రజతం ఇవ్వాలని వినేశ్ అప్పీల్‌లో కోరింది. దీనిపై విచారణ చేపట్టిన కాస్ అడ్‌హక్ డివిజన్ బుధవారం తీర్పు వెల్లడించింది. ఫొగాట్ చేసిన అప్పీల్‌ను కాస్ తిరస్కరించిందని భారత ఒలింపిక్ సంఘం ప్రకటించింది. 'యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ , అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ విధించిన అనర్హతను సవాలు చేస్తూ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ చేసిన అప్పీల్‌ను కాస్ తిరస్కరించడం దిగ్భ్రాంతికి, నిరాశకు గురిచేసింది. రజత పతకం ఇవ్వాలని వినేశ్ చేసిన అభ్యర్థనను తోసిపుచ్చుతూ కాస్ ఆగస్టు 14న తీర్పును ఇచ్చిందని భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫ్రీస్టైల్ 50 కేజీల విభాగంలో 100 గ్రాములు అదనంగా బరువు ఉందని వినేశ్‌పై అనర్హత వేటు వేసింది. ఆ నిర్ణయాన్ని సవాల్ చేయడంతోపాటు 50 కిలోల్గ ÷నైల్లో ఓడిన లోపెజ్ (క్యూబా)తో కలిసి తనకు రజత పతకం ఇవ్వాలని వినేశ్ అప్పీలు చేసిన విషయం తెలిసిందే.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । ఆగస్టు । 15 । 2024



# తెలుగు రాష్ట్రాల్లో గంజాయిపై ఉక్కుపాదం

**తెలంగాణలో అవినీతి అధికారులపై ఎసిబి దాడులు**
**వరుస దాడులతో లంచావతారుల్లో భయం**

హైదరాబాద్,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడా గంజాయి అన్న పదం వినిపించకుండా దాడులు సాగిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో గంజాయి, డ్రగ్స్‌పై దాడులు పెరిగాయి. కూపీ లాగుతూ భారీ మొత్తంలో గంజాయి పట్టుకుంటున్నారు. డ్రగ్స్ విక్రేతలను కూడా పట్టుకుంటున్నారు. ఇదే క్రమంలో ఎపిలో కూడా గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నారు. దీంతో రవాణా చేయాలంటే భయడపేలా చేస్తున్నారు. అన్నింటిక ఇమించి తెలంగాణలో ఎసిబి అవినీతిపరుల భరతం పడుతోంది. లంచావతారులను టార్గెట్ చేస్తోంది. అన్ని శాఖలల్లో అవినీతిపరులపై ఏసీబీ దృష్టిసారించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 105 కేసులు నమోదు అయ్యాయి. వీటిలో రెడ్ హ్యాండెడ్ గా దొరికిన కేసులే అధికంగా ఉన్నాయి. కోట్ల రూపాయల ఆస్తులు సంపాదిస్తున్న అధికారులపై అధికారులు నిఘా పెట్టారు. సోదాలు చేసి కేసులు నమోదు చేయడంతో పాటు అవినీతి సొమ్మును సీజ్ చేస్తున్నారు. పది రోజుల వ్యవధిలో ఆరు కేసులను ఏసీబీ నమోదు చేసింది. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖలో ఎక్కువ అవినీతి జరిగినట్లు గుర్తించారు. శివబాలకృష్ణతో మొదలయిన దాడులు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ వరకు కొనసాగుతూనే ఉన్నాయి. దీనికితోడు ఏసీబీ నుంచి అవినీతిపరులు తప్పించుకోలేరంటూ ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ హెచ్చరికలు జారీ చేశారు. రంగారెడ్డి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి ఎనిమిది లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. అలాగే నిజామాబాద్ మున్సిపల్ సూపర్నెంట్ దాసరి నరేంద్రపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయ్యింది. నరేంద్ర ఇంట్లో రూ.2.93 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే సంగారెడ్డి సీసీఎస్ పనిచేస్తున్న సీఐ వెంకట కిషోర్‌పై



కూడా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించేందుకు లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి దొరికిపోయారు. లంచం డబ్బులు తీసుకోవాలంటూ జూనియర్ అధికారిని పురమాయించడం ద్వారా ఆ అధికారి అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తే.. ఏసీబీ అధికారులు అంతకుమించి చాకచక్యంగా వ్యవహరించి ఆయన్ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు భూపాల్‌రెడ్డితో పాటు కలెక్టరేట్ ఈ–సెక్షన్ అధికారి మదన్ మోహన్‌రెడ్డి కూడా పట్టుబడ్డారు. హైదరాబాద్ నగర శివార్లలోని గుర్రంగూడకు చెందిన జక్కిడి ముత్యంరెడ్డికి చెందిన 14 గుంటల భూమి ధరణిలో నిషేధిత జాబితాలో ఉంది. దీన్ని ఆ జాబితా నుంచి తొలగించాలంటూ పలుమార్లు రెవెన్యూ అధికారులకు ముత్యంరెడ్డి వినతి పత్రం ఇచ్చాడు. పని అవ్వకపోవడంతో ముత్యంరెడ్డి ఈ–సెక్షన్ అధికారి మదన్ మోహన్‌రెడ్డిని కలవగా ఆయన పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ. 8 లక్షలకు ఒప్పందం కుదిరింది. అయితే ఈ లంచం వ్యవహారం గురించి ముత్యంరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం రాత్రి మదన్ మోహన్‌ను ముత్యంరెడ్డి కలిసి ఆ డబ్బు ఇచ్చారు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు.. మదన్ మోహన్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి చెబితేనే తాను డబ్బులు తీసుకున్నట్లు ఏసీబీ అధికారులకు మదన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. మదన్‌మెహన్ వెంటనే భూపాల్‌రెడ్డికి తన ఫోన్ నుంచి కాల్ చేశారు. గుర్రంగూడ భూమికి సంబంధించిన విషయంలో డబ్బు చేతికి అందిందని చెప్పగానే ఆ డబ్బు తీసుకుని పెద్ద అంబర్‌పేట్ ఓఆర్ఆర్ వద్దకు రావాలని భూపాల్‌రెడ్డి సూచించారు. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. మదన్‌మోహన్‌ను కారులో డబ్బుతో వెళ్లాలని ఆదేశించి.. ఆ వాహనాన్ని తమ కారులో అనుసరించారు. చెప్పిన చోటుకు వెళ్లి, అక్కడ రూ.8 లక్షలు అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డికి మదన్‌మోహన్ ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అక్కడి నుంచి భూపాల్‌రెడ్డి, మదన్‌మోహన్‌ను అర్ధరాత్రి కలెక్టరేట్‌కు తరలించారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి తిమింగాలన్ని ఏసీబీ అధికారులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న సమాచారంతో నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ దాసరి నరేందర్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. దాసరి నరేందర్ ఇంటితో పాటు ఆయన కార్యాలయం, బంధువుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. ఉదయం 5 గంటలకు మొదలైన సోదాలు అర్ధరాత్రి దాటినా కొనసాగాయి. హైదరాబాద్ నుంచి వచ్చిన 25 మంది ఏసీబీ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా దాదాపు రూ.3 కోట్ల నగదు (ను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఆయన బ్యాంకు ఖాతాలో రూ.1.10 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటితో పాటు నరేందర్ ఇంట్లో ఉన్న 51తులాల బంగారం, 17 స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలను సీజ్ చేశారు. నరేందర్ ఆఫీసులో రూ.90వేలు దొరికాయి. అధికారులు సీజ్ చేసిన నగదు, బంగారం, ఆస్తి పత్రాల విలువరూ.6,07,81,000. ఒక సూపరింటెండెంట్ ఇంట్లో ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకడంతో అధికారులు ఆశ్చర్యపోయారు. నోట్లను లెక్క పెట్టడానికి రెండు కౌంటింగ్ మిషన్లను ఉపయోగించారు. నిజామాబాద్ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో ఇంత భారీ స్థాయిలో నగదు పట్టుబడటం ఇదే మొదటిసారని అధికారులు తెలిపారు. అవినీతికి పాల్పడిన నరేందర్‌ను అరెస్టు చేశారు.

# హైదరాబాద్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం

**శంషాబాద్‌లో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**

హైదరాబాద్,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం విదేశీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్ చేరుకుంది. అమెరికా, దక్షిణకొరియాలో సీఎంతో పాటు, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు పర్యటించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ఆయా దేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం బృందం సమావేశాలు నిర్వహించింది. సీఎం బృందానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి అమెరికా, దక్షిణ కొరియా పర్యటన విజయవంతంగా ముగిసిందని శ్రేణులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్నారు. పెట్టుబడులే లక్ష్యంగా సీఎం విదేశీ పర్యటన సాగగా.. చాలా రోజుల తర్వాత రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు చేరుకున్నారు. ఈ నెల 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాకు వెళ్లింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా లోని సియోల్ కి చేరుకున్నారు. దక్షిణ కొరియాలో రెండ్రోజుల పాటు రేవంత్ రెడ్డి పర్యటించారు. పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించారు. అక్కడ పలు కంపెనీలతో ఎంవోయూలు చేసుకున్నారు. అందులో భాగంగా కాగ్నిజెంట్‌తో చేసుకున్న ఒప్పందం మేరకు.. వచ్చి రాగానే కోకాపేటలో కొత్త క్యాంపస్‌కి



సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నెల 5న తెలంగాణ సర్కార్‌తో కాగ్నిజెంట్ సంస్థ అమెరికాలో ఎంవోయూ చేసుకుంది. ఆ మేరకు 10 రోజుల్లోనే విస్తరణకు శ్రీకారం చుట్టారు. అమెరికా వేదికగా తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన వచ్చింది. తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికా లోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించారు. పర్యటనలో భాగంగా 50కి పైగా సమావేశాలు, 3 రౌండ్ టేబుల్ మీటింగ్‌లు నిర్వహించి పలు కంపెనీ లను క్షేత్ర స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. తెలంగాణ లో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాల్లో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో 31 వేల 532 కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం 19 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. దీంతో, రాష్ట్రంలో 30 వేల 750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. దక్షిణ కొరియాలో పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. కొరియా బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. శాంసంగ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, జీఎస్ క్లటెక్స్, సెల్ ట్రయాన్ కంపెనీ ప్రతినిధుల తోనూ సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. హన్ రివర్ ప్రాజెక్టును సందర్శించి సియోల్ డిప్యూటీ మేయర్ తో భేటీ అయ్యారు. శామ్‌సంగ్ హెల్త్ కేర్ యూనిట్‌తో సమావేశమై చర్చలు జరిపారు. అలాగే కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. కాల్ టెక్స్ కంపెనీ ప్రతినిధులతో పెట్టుబడులపై చర్చలు జరిపింది. ఇప్పటికే వరంగల్ టెక్స్‌టైల్స్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ సానుకూలంగా స్పందించింది.

# 30వేల కోట్ల రైల్వే కాంట్రాక్ట్ వెనక్కి

**వందే భారత్ తయారీ సంస్థతో కాంట్రాక్ట్ రద్దు**

న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):

వందేభారత్ రైళ్లను తయారు చేసేందుకు నిర్ణయించిన రూ.30 వేల కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తూ భారతీయ రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంది. సెమీ–హై–స్పీడ్ రైల్వే సర్వీస్ అయిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తయారీ, నిర్వహణ కోసం ఈ టెండర్‌ను పిలిచారు. ఇందుకోసం అల్‌స్టోమ్ ఇండియా 100 వందే భారత్ రైళ్ల టెండర్‌ను చేజిక్కించుకునేందుకు ముందుకు వచ్చింది. అయితే ఆ కాంట్రాక్ట్‌ని రద్దు చేసినట్టు ఆల్‌స్టోమ్ ఇండియా కూడా ధృవీకరించింది. భారతీయ రైల్వే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ.. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా తమని సంప్రదించవచ్చని తెలిపింది. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్‌గా నిలిచింది. రైల్వే శాఖ టెండర్ కమిటీ, అల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలు తయారీ రేటుపై ఒప్పందంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఆల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్డింగ్ ధర వేయగా.. ఆ మొత్తం ఎక్కువగా ఉందని భారతీయ రైల్వే గుర్తించింది. అందుకే బిడ్డింగ్ రేటును రూ.140 కోట్లకు తగ్గించాలని ఆల్‌స్టోమ్ ఇండియాను అధికారులు కోరారు. కానీ.. ఆల్‌స్టోమ్ ఇండియా రూ.140 కోట్లకు తగ్గడానికి నిరాకరించింది. చివరగా రూ.145 కోట్ల చొప్పున ఒప్పందం కుదుర్చుకోవాలని కంపెనీ భావించింది. రూ. 30 వేల కోట్ల టెండర్‌కు బిడ్లు వేయడానికి వచ్చిన కంపెనీల్లో ఆల్‌స్టోమ్ ఇండియా బిడ్ అత్యల్పం కావడం గమనార్హం. మొత్తం 100 రైళ్ల తయారీకి ఈ టెండర్ జరిగింది. ఇతర బిడ్డర్ స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ.170 కోట్ల అత్యధిక బిడ్ వేశాయి. గతంలో 120 రైళ్లకు చేసుకున్న కాంట్రాక్ట్‌లో 200 వందే భారత్ రైళ్లకుగాను ఒక్కో ట్రైన్‌కు రూ.120 కోట్లకే బిడ్లు పూర్తయ్యాయి. అయితే కంపెనీలు తాజాగా బిడ్ ధరలు ఎక్కువగా కోట్ చేస్తుండటంతో రైల్వే శాఖ మరికొన్ని కంపెనీలకు ఆహ్వానం పలకనుంది. ఎక్కువ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని రైల్వే శాఖ తెలిపింది. కాగా.. రైలు సెట్‌లను డెలివరీ చేసిన తర్వాత వాటిని తయారు చేసిన కంపెనీకి భారతీయ రైల్వే శాఖ తొలి విడతగా రూ. 13 వేల కోట్లు చెల్లిస్తుంది. మిగిలిన రూ.17 వేల కోట్లు కంపెనీకి 35 ఏళ్లపాటు నిర్వహణ కోసం చెల్లించాలి. దేశంలో మొట్టమొదటి స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలే ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్. దీన్ని ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన బలోపేతం అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' విజయ గాథకు అద్భుతమైన ఉదాహరణగా.. భారతీయ రైల్వేలు 2019లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించాయి. మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును న్యూఢిల్లీ–కాన్పూర్–అలహాబాద్–వారణాసి మార్గంలో ఫిబ్రవరి 15, 2019న నడిపారు.

# వరలక్ష్మి వ్రతానికి ఏర్పాట్లు పూర్తి: జెఇవో

తిరుపతి,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):

తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం జరుగనున్న వరలక్ష్మి వ్రతానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని జేఈవో వీరబ్రహ్మం చెప్పారు. బుధవారం తిరుచానూరులోని ఆస్థాన మండపంలో జేఈవో వరలక్ష్మి వ్రతంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని విభాగాల సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలతో ఆస్థాన మండపాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలన్నారు. ఉత్సవ శోభ ఉట్టిపడేలా ఆస్థానమండపం, ఆలయ పరిసరాల్లో శోభాయమానంగా రంగవల్లులు తీర్చిదిద్దాలన్నారు. అమ్మవారి దర్శనానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉండడంతో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాయంత్రం 6 గంటలకు పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలియజేశారు.

# తిరుమలలో నిండిన కంపార్ట్‌మెంట్లు..

**స్వామివారి దర్శనానికి 18 గంటల సమయం**

తిరుమల,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):

తిరుమల లో భక్తుల రదీ పెరిగింది. శ్రావణమాసాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుంటున్నారు. దీంతో కొండపై ఉన్న 31 కంపార్టుమెంట్లు పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 73,246 మంది భక్తులు దర్శించుకోగా 28,133 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.35 కోట్లు వచ్చిందన్నారు.

# ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్

**హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీం**
**నియామకాన్ని అడ్డుకోలేమన్న సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ,ఆగస్ట్14(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అమీర్ అలీఖాన్ లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కు సిఫార్స్ చేసింది. ఐతే కొత్త నియామకాలపై స్టే విధించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం సుప్రీం స్టే ఇచ్చింది. మరోవైపు కొత్త నియామకాలను చేపట్టకుండా ఆపాలన్న పిటిషనర్ల కోరికను సుప్రీం తిరస్కరించింది. గవర్నర్, ప్రభుత్వ హక్కులను హరించినట్లే అవుతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని వ్యాఖ్యానించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించిండంతో కొత్త వారికి లైన్ క్లియర్ అయ్యింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు స్టే అమల్లో ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని సవాలు చేస్తూ భారాస నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలని పిటిషనర్లు కోరగా.. ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరించినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని పేర్కొంది. అనంతరం పిటిషన్‌పై విచారణను ధర్మాసనం నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# ప్రభాస్ సినిమాలో నేను లేను

**అభిమానులకు షాకిచ్చిన మృణాల్ ఠాకూర్**



వరుస విజయాలతో జోష్ మీదున్నారు ప్రభాస్. ఆయన హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన 'సీతారామం' బ్యూటీ మృణాల్ నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. ప్రభాస్‌తో మృణాల్ ఉన్న ఫొటోను ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ చేశారు. 'ఇది హను రాఘవపూడి చిత్రం ఫస్ట్‌లుక్' అని ఆ ఫొటోకు క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై మృణాల్ స్పందించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని కామెంట్ చేశారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అనే చర్చ మరోసారి మొదలైంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా ఓ పీరియాడికల్ డ్రామాగా ఈ చిత్రం రానుంది. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 17న రానున్నట్లు తెలుస్తోంది.

# యశ్ టాక్సిస్ చిత్రంలో అక్షయ్ ఒబెరాయ్



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' తెరకెక్కిస్తున్న సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలుపుతూ అక్షయ్ పోస్ట్ పెట్టారు. ఆయన్ని టీమ్‌లోకి ఆహ్వానిస్తూ మూవీ యూనిట్ పంపిన లెటర్‌ను షేర్ చేశారు. 'మీలాంటి ప్రతిభావంతులైన నటులతో కలిసి పనిచేసేందుకు 'టాక్సిక్' టీమ్ ఆసక్తిగా ఉంది' అంటూ అక్షయ్‌ను ప్రాజెక్ట్‌లోకి ఆహ్వానించింది మూవీ యూనిట్. ఈ చిత్రం ప్రకటించిన తర్వాత ఇప్పటివరకు ఇందులోని నటీనటులు గురించి వెల్లడించలేదు. మొదటిసారి అక్షయ్ భాగమైనట్లు తెలుపుతూ పోస్ట్ చేయడంతో అభిమానులు సంబరపడుతున్నారు. ఈ ఏడాదిలో 'ఁ÷టైర్'తో పలకరించిన అక్షయ్.. 'టాక్సిక్'తో కన్నడ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. యశ్ నటిస్తోన్న 19వ చిత్రమిది. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# ఎన్టీఆర్‌కు గాయాలంటూ..ప్రచారం

**క్షేమంగానే ఉన్నారంటూ స్పష్టీకరణ**

ప్రముఖ హీరో ఎన్టీఆర్ కు తీవ్ర గాయాలయ్యాలంటూ బుధవారం ఉదయం వార్తలొచ్చాయి. దీనిపై నటుడి టీమ్ స్పందించి ఆ వార్తలను ఖండించింది. ఆయన సురక్షితంగా ఉన్నారని స్పష్టం చేసింది. 'జిమ్ చేస్తుండగా ఎన్టీఆర్ ఎడమ చేతికి రెండు రోజుల క్రితం స్వల్ప గాయమైంది. అయినప్పటికీ ఆయన 'దేవర' షూటింగ్‌లో మంగళవారం పాల్గొన్నారు. ప్రస్తుతం కోలుకుంటున్నారు. ఆయకు పెద్ద ప్రమాదం జరిగినట్టు వస్తున్న వార్తలు అవాస్తవం. దయచేసి ఆ ప్రచారాన్ని నమ్మకండి' అని విజ్ఞప్తి చేసింది. ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'. ఈ సినిమా షూటింగ్‌లోనే ప్రమాదం చోటుచేసుకుందని, నటుడికి గాయాలయ్యాయని ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యారని, ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారంటూ ప్రచారం జరగ్గా టీమ్ రియాక్ట్ అయింది.

# డబుల్ ఇస్మార్ట్ కోసం రామ్ ఫీట్లు



థియేటర్లలో మాస్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే హీరో ఏదో ఒక రిస్కీ ఫీట్ చేయాల్సిందే. మూవీ లవర్స్ కోసం అలాంటి రిస్క్ చేసే యాక్టర్లలో ఒకడు రామ్ పోతినేని. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో రామ్ నటించిన చిత్రం డబుల్ ఇస్మార్ట్ (ఆనీబీశ్గి÷ తాపజీసబి). బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా పూరీ టీం ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానులు, సినీ జనాల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ సినిమా కోసం బాలీ (ఇండోనేషియా)కి వెళ్లి తక్కువ టైంలో తప్పనిసరి పరిస్థితుల్లో 18 కిలోలు బరువు తగ్గానని చెప్పాడు రామ్. కాగా ఈ మూవీలో గన్స్, రౌడీలతో స్టైలిష్ యాక్షన్ పార్టు ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెప్పకనే చెబుతున్నాయి. దీని కోసం రామ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. డబుల్ ఇస్మార్ట్ బీటీఎస్ స్టిల్స్ చూస్తే ఈ విషయం మీకే అర్థమవుతుంది. ఈ మూవీని నైజాంలో ప్రైమ్ షో ఫిలిమ్స్ విడుదల చేస్తుండగా.. తమిళనాడులో పాపులర్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీ శక్తి ఫిలిం ఫ్యాక్టరీ విడుదల చేస్తోంది. ఇప్పటికే ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ టీజర్, ట్రైలర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com